31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8

## అల్ఫోర్స్‌లో మహాశివరాత్రి వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** మాఘ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహాశివరాత్రి పండుగ వేడుకలను మల్యాల ఎక్స్ రోడ్లోగల అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం ముందస్తుగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి శివుడు పార్వతీ దేవి ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని తెలిపారు. ఈ పవిత్ర రాత్రి జాగరణ చేయడం, శివలింగానికి బిల్వదళార్చన చేయడం, రుద్రాభిషేకం నిర్వహించడం వలన మానసిక ప్రశాంతత, పాప విముక్తి, సర్వసౌఖ్యాలు కలుగుతాయని విశ్వాసమన్నారు. ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలోని వివిధ శివాలయాలు ప్రత్యేక పూజలతో భక్తులతో కిటకిటలాడుతాయని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు శివుడు, పార్వతీ దేవి వేషధారణలో పాల్గొని, శివలింగానికి పూజలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.






# జగిత్యాల
# మునిసిపల్ పీఠం ఎవరికో?

**వేర్వేరుగా క్యాంపులకు తరలివెళ్లిన కౌన్సిలర్లు**

**ఎమ్మెల్యేతో టచ్ లో ఉన్న కొందరు స్వతంత్రులు**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డితోనూ టచ్ లో మరికొందరు...**

**తెరపైకి పలువురు చైర్ పర్సన్ ఆశావాహుల పేర్లు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల ఫిబ్రవరి 14:** జగిత్యాల మున్సిపాలిటీ చైర్పర్సన్గా ఎవరు ఎన్నికవుతారో అనే చర్చ పట్టణ ప్రజల్లో జోరుగా సాగుతుంది. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ వర్గానికి కాంగ్రెస్ అధిష్టానం పెద్దపీట వేసి ఆయన వర్గీయుల్లో ఎక్కువ మందికి బిఫాంలు కేటాయించగా, బిఫాంల కేటాయింపుపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ బిఫాంలు రాని తమ వర్గీయులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే కేటాయించాలని అధిష్టానాన్ని కోరడంతో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక అంశం అధిష్టానానికి సవాల్గా మారింది. కాంగ్రెస్ పార్టీ బిఫాంలపై మొత్తం 23 మంది కౌన్సిలర్లు విజయం సాధించగా, చైర్ పర్సన్ పీఠం దక్కించుకోవడానికి 26 మంది కౌన్సిలర్ల మద్దతు అవసరం ఉంటుంది. కాంగ్రెస్ బిఫాంపై గెలిచిన కౌన్సిలర్లలో 14 మంది -2లో

### హుజురాబాద్‌లో
## అందరి దృష్టి మున్సిపల్ చైర్మన్ ఎన్నికపైనే

**-క్యాంపులో కౌన్సిలర్లు**
**-వైస్ చైర్మన్‌గా వడ్లూరి శ్రీలేఖ?**





**చురకలు ప్రతినిధి, హుజురాబాద్:** హుజురాబాద్ మున్సిపాలిటి ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వచ్చాయి. సోమవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. అందరి దృష్టి ఈ ఎన్నికపైనే కేంద్రీకృతమైంది. ఒకవైపు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, కోర్టుకు వెళ్తామని, చెప్పడంతో ఇంటెలిజెన్సీ వర్గాల సూచనమేరకు పోలీసులు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు ఈ సమావేశానికి వస్తారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. క్యాంపులో ఉన్న కౌన్సిలర్లు సోమవారం ఉదయం నేరుగా మున్సిపల్ కార్యాలయంలో జరిగే ఎన్నికవద్దకు చేరుకోనున్నారు.

**ప్రణవ్ నిర్ణయమే కీలకం :** ఆ నలుగురిలో చైర్మన్ అభ్యర్థి ఎవరు? హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎస్సి మహిళకు రిజర్వు అయింది ఇందులో కాంగ్రెస్ నుండి సొల్లు సునీతా, సందమల్ల పుణ్య, బండ వెన్నెల, రొంటాల సుహాసిని గెలుపొందారు. ఇందులో సందమల్ల పుణ్య భర్త బాబు కాంగ్రెస్లో సీనియర్ గా ఉన్నారు. అతనికి మంత్రులు -2లో

### ప్రజలకు ఇచ్చిన
## ప్రతి హామీని నెరవేర్చుతాం





- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
- **నరసింహ స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 14 :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు 2023లో జరిగిన -2లో

## పుల్వామా అమర వీరులకు ఘన నివాళి



**చురకలు విలేకరి,వెల్గటూర్,ఫిబ్రవరి 14 :** జమ్ము కాశ్మీర్లోని పుల్వామా ఉగ్రదాడిలో అశువులు బాసిన వీర సైనికులకు ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఈ రోజు నాటికి ఏడేళ్లు అయ్యిందన్నారు.జవాన్ల త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్‌గౌడ్,వార్డు సభ్యులు నక్క సురేష్,కస్తూరి సుమలత మల్లేష్, పెద్దూరి భరత్ కుమార్,వెళగందుల సంతోష్,గుమ్మల అజయ్, బొడ్డు సంతోష్, గాలిపెల్లి మహేష్,నరేష్,బోడకుంటి తిరుపతి,బోడకుంటి శ్రీనివాస్, రేగుంట నర్సయ్య, లకుమల్ల సాయి, యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ఫిబ్రవరి 16 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని,ఆ తర్వాత యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## అవార్డు అందుకున్న కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డ్‌ను మంథని పట్టణానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు అందుకున్నారు.మంథని పట్టణంలోనీ కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులకు అక్షర్ హ్యాండ్ రైటింగ్ సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులు అందుకున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఎమ్ఎల్‌సి కోదండరాం,ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ చేతుల మీదుగా ఈ అవార్డులను విద్యార్థులు టి పూజ శ్రీ,హజీర ఫాతిమ,జే. కార్తీక,టి.ప్రణీత, జే. ఆరాధ్య,కే.ఆద్య,అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందించారు.

## నేడు సర్కిల్ క్రికెట్ నైట్ టోర్నమెంట్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా సర్కిల్ క్రికెట్ నైట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందనీ మేడగొని సాయి ,కొప్పుల సాయి, అభి ,సురేష్, జె శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికిగాను ఎంట్రీ ఫీజు 500 రూపాయలు ఒక టీం కు తీసుకోబడుతుందని పేర్కొన్నారు. విజేత టీంకు 6016 రూపాయలు రెండవ స్థానం పొందిన జట్టుకు 3016 రూపాయలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మ్యాచ్ హనుమాన్ నగర్ లో గల ఐకెపి గ్రౌండ్లో ఈనెల 15 మరియు 16వ తేదీల్లో సాయంత్రం 6:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆసక్తి కలవారు సాయి8465884688 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# జగిత్యాల మున్సిపల్ పీఠం ఎవరికో..?

**మొదటి పేజీ తరువాయి....** ఎమ్మెల్యే వర్గీయులు ఉండగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గానికి చెందిన 9 మంది ఉన్నారు. కాగా స్వతంత్రుల్లో ఎమ్మెల్యే వర్గం నుండి ముగ్గురు ఉండగా, జీవన్ రెడ్డి వర్గం నుండి 9 మంది ఉన్నారు.

**వేర్వేరుగా క్యాంపులకు తరిలిన కౌన్సిలర్లు...!**

ఎమ్మెల్యే డా.సంజయ్ వర్గం నుండి కాంగ్రెస్ బిఫాంపై గెలిచిన 14 మంది కౌన్సిలర్లతో పాటు, స్వతంత్రులుగా గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లు, బిజెపి రెబల్ అభ్యర్థులుగా గెలిచిన ఇద్దరు కౌన్సిలర్లు సైతం ఎమ్మెల్యే క్యాంపులో ఉన్నట్లు సమాచారం. ఇటు మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం నుండి బిఫాంపై గెలిచిన 9 మంది కౌన్సిలర్లతో పాటు, స్వతంత్రులుగా గెలిచిన 9 మంది కౌన్సిలర్లు కూడా మాజీ మంత్రి జీవన్ రెడ్డి క్యాంపులో ఉన్నట్లు తెలిసింది.

**తెరపైకి పలువురు చైర్ పర్సన్ ఆశావాహులు...**

ఈనెల 16న మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవికి పలువురు ఆశావాహుల పేర్లు తెరపైకి వచ్చాయి. ఇందులో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వర్గం నుండి తాజా మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి వర్గం నుండి తోపారపు లావణ్య రజినీకాంత్, ములస్తం లావణ్య మహేష్ ల పేర్లు ప్రచారంలో ఉన్నాయి.

# హుజురాబాద్‌లో అందరి దృష్టి మున్సిపల్ చైర్మన్ ఎన్నికపైనే

**మొదటి పేజీ తరువాయి....** పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో మంచి సంబంధాలున్నాయి. గతంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకునిగా పనిచేసారు. చైర్మన్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నిర్ణయం కీలకం కానుంది.

వైస్ చైర్మన్ గా శ్రీలేఖ?

హుజురాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా వడ్లూరి శ్రీలేఖ పేరు ఖరారైనట్లుగా తెలుస్తోంది. గతంలో చైర్మన్ గా పనిచేసిన వడ్లూరి విజయ్ కుమార్ (బ్రహ్మచారి) కుమార్తె కావడంతో ఆమెకే పీఠం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బలపడుతున్న కాంగ్రెస్

హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ క్రమంగా బలపడుతున్నట్లు కనిపిస్తోంది. మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో వార్డు మెంబర్లు, సర్పంచులు గెలుపొందారు. తాజాగా హుజురాబాద్ జమ్మికుంట పట్టణాల్లోనూ పార్టీ నిర్మాణం సంస్థాగతంగా జరుగుతోంది. రాబోయే కాలంలో మరింత బలపడే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

గులాబీ పార్టీలో సమీక్ష

హుజురాబాద్ లో అనుకున్న స్థానాలు రాకపోవడంపై బి ఆర్ ఎస్ లోనూ అంతర్గత సమీక్ష జరుగుతోంది. ఎన్నికల ప్రచారం పకడ్బందీగా నిర్వహించినప్పటికీ పాత వారికే టికెట్లు ఇవ్వడం, వారిపై ప్రజల్లో వ్యతిరేకత ఉండడం, కొందరు కోవర్టులుగా పనిచేసి సొంత పార్టీ అభ్యర్థులను ఓడించడం కూడా ఒక కారణమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సహజంగానే స్థానిక ఎన్నికల్లో ఫలితాలు అధికార పార్టీని అనుకూలంగా ఫలితాలు వస్తాయని, ఐనప్పటికీ బి ఆర్ ఎస్ గట్టిగానే పనిచేసిందని పార్టీ నేతలు చెబుతున్నట్లు తెలుస్తోంది. కోవర్టులపట్ల రాబోయే కాలంలో అప్రమత్తంగా ఉండాలని, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజాకర్షణ కలిగిన యువనేత, యూత్ లో మంచి క్రేజ్ ఉన్నప్పటికీ కానీ అయన ఎంచుకున్న నిర్ణయాలు విమర్శలకు గురి అవుతున్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఇకపై తన పంథా మార్చి ఆవేశంతో కాకుండా ఆలోచనతోనే ప్రజల్లోకి వెళ్లాలని, తద్వారా మంచి ఫలితాలు వస్తాయని, క్షేత్రస్థాయిలో ప్రజల్లో తిరిగే సమయం పెంచాలని, పలువురు సూచించారని సమాచారం.

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం

**మొదటి పేజీ తరువాయి...** శాసనసభ ఎన్నిక ల్లో తనను గెలిపిస్తే గడిచిన రెండు సంవత్సరాలుగా అనేక అభివృద్ధి శ్రీకారం చుట్టడం తో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను 100 శాతం గెలిపించడం సంతోషమన్నారు. ఓటర్ల ఇచ్చిన తీర్పుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14.** తనను గెలిపించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని పెద్దపెల్లి మున్సిపాలిటీ 23వ కౌన్సిలర్ జడల సురేందర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఓటరు తనకు సహకరించి ఓటు వేశారని వారందరి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. తనను గెలిపించిన వారందరికీ తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయా వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి మార్గం వేస్తానని అన్నారు. విజయాన్ని తమను గెలిపించిన ప్రజలకు ఓటర్లకు అంకితం ఇస్తానని అన్నారు. ఏదైనా సమస్య ఉన్నచో వార్డు సభ్యులు తనను నేరుగాలి సంప్రదించాలని సూచించారు. అలాగే ఆయన మిత్రులు ఆప్తులు ఆయనను పెద్దపల్లి పట్టణంలో ఘనంగా సన్మానించారు.

## ప్రాచీన శిల్పకళకు ప్రతిరూపం ధర్మపురి శివాలయం..

**ధర్మపురి చురకలు :** .భారత దేశ ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు నిలయంగా సనాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా, వేదవేదాంగ శాస్త్రాగమ, నృత్య గీత నాట్యాది సకల కళలయందు నిష్ణాతులైన ధార్మిక కార్యాదరణాసక్తులైన ప్రజానీ కంతో, మరెచ్చటా కానరానన్ని ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న పలు దేవాలయాల సముదాయం కలిగి, రాష్ట్రంలో సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరి తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది



నాటి అవిభక్త కరీంనగర్, నేటి నూతన జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామలింగే శ్వరస్వాముల దేవాలయా లు, మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీ భూతంగా నిలిచియుంచీ క్షేత్రరాజం.చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణ మైనది ఈ క్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామలిం గేశ్వరాలయం. భృగు మహర్షి త్రిమూ ర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో, నిత్యానందంలో మునిగి తేలుతూ, ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగరూ పులో ఉంటూ, ఎవరిచేత పూజింపబ దకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరి స్తున్నాయి. తన శాప విముక్తి పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతా రంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్టించి, పూజించి శాప నిమోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి.

# ఢిల్లీలో ఓసిల మహా ధర్నాను విజయవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఫిబ్రవరి 14 :** ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 23న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ స్థాయి ఓసిల మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఓసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు తెలిపారు. ధర్నా పోస్టర్ ను శనివారం ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య నాయకులు జగిత్యాలలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కిషన్ రెడ్డి,రాజన్నలు దేశవ్యాప్తంగా ఓసిల స్థితి గతులను అధ్యయనం చేసి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అగ్రవర్ణాల్లోని ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ 1 పథకాలఫలాలు ఇటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ సబ్బం కోసం కొందరు ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేద ఓసిలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆలోచన విధానం ప్రకారం వెనుకబడిన తరగతుల వారికి పదేళ్ళ వరకు రిజర్వేషన్లు అమలుచ్చేయాలని అంటే 70 ఏళ్ళు దాటినా వాటిని అలానే కొనసాగించడంతో ఓసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదాన్నారు. జనరల్ స్థానాల్లో కూడా ఓసి లకు రాజకీయ పార్టీలు అవకాశం ఇవ్వక పోవడం వల్ల రాజకీయంగానూ వెనుక బడి పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ను ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డి,మహంకాళి రాజన్నలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ జగిత్యాల జిల్లా ఓసి నాయకులు సిరిసిల్ల వేణుగోపాల్,సిరిసిల్ల రాజేందర్ శర్మ, సంత గౌతమ్ రెడ్డి,పుల్లూరి సత్యనారాయణ,మేతే ఉమాపతి శర్మ, కటకం చంద్రమౌళి,అయిల్నేని స్వప్న రావు,దేవరశెట్టి జనార్దన్,బండారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీకి వైస్ చైర్మన్ పదవి

## -బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 14 :** మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు తమతో సహకరించిన మైనార్టీ అభ్యర్థికి వైస్ చైర్మన్ పదవిని ఇస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు స్పష్టం చేశారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్‌చర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు.స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లుటచ్‌లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు.మెట్‌పల్లి పట్టణంలో 26 వార్డులకు 14వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్‌పల్లికి కంచుకోటగా ఉందని,ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్‌కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు.మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్డాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీలో జై సేవాలాల్ జయంతి వేడుకలు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వకీల్ పల్లి ప్లాట్‌లలో జై సేవాలాల్ జయంతి వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి .సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో వకీల్ పల్లి ఫ్లాట్స్ బంజారా సంఘం నాయకులు ఉత్సవాలను ఏఎంసీ డైరెక్టర్ గుగులోతు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామంలో సేవాలాల్ జగదాంబ అమ్మవార్ల జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు.ఈ సందర్భంగా బంజారాలు భారీ ఎత్తున పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు.ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ , లద్నాపూర్ సర్పంచి వనం రామచంద్రరావు, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల కొమురయ్య, మాజీ జెడ్పిటిసి మైదం వరప్రసాద్,తోట చంద్రయ్య, ముస్త్యాల శ్రీనివాస్ ఏఎంసి డైరెక్టర్ సిద్ధం మురళీకృష్ణ ఎన్ ఎస్ యు ఐ మోత్కూరి నవీన్ పన్నూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సహబంతి భోజనాలు నిర్వహించారు.

## జాతర బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఫిబ్రవరి 14 :** కోరుట్ల బస్‌స్టాండ్‌లో మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం జాతర2026 కోసం ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు.ఈ జాతర క్యాంపును డిపో మేనేజర్ మనోహర్ కొబ్బరికాయ కొట్టి తొలి జాతర స్పెషల్ బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ కోరుట్ల నుండి వేములవాడ జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. కోరుట్ల నుండి వేములవాడకు పెద్దలకు రూ.120/-పిల్లలకు రూ.70/-టికెట్ ధరలను నిర్ణయించినట్లు వెల్లడించారు.అలాగే మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని,ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఉద్యోగులు జాతరకు వెళ్తున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి,ధర్మపురి,ఫిబ్రవరి 14 :** ధర్మపురిలో గోదావరి నదిలో శనివారం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ధర్మపురి జి.మహేష్ తెలిపారు. గోదావరిలో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు భక్తులు సమాచారం అందించగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మృతుడి వయస్సు 40 నుండి 50 ఏళ్ల మధ్య ఉంటుందని,మృతుడు నలుపు రంగు బనియన్, బ్రౌన్ రంగు షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు.ధర్మపురి పోలీస్ స్టేషన్లో లో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.మృతదేహాన్ని ఏవరైనా గుర్తిస్తే ధర్మపురి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

## క్రీడల్లో రాణించిన విద్యార్థులు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో ధర్మపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో వేయి మీటర్ల పరుగు పందెంలో రేండ్ల అక్షిత మొదటి స్థానాన్ని సాధించగా, జావలిన్ త్రోలో ముస్కు విశాల్ మొదటి స్థానం సాధించగా, లాంగ్ జంప్ లో గుడ్ల హేమంత్ రెండవ స్థానాన్ని, షార్ట్ పుట్ విభాగంలో పాశ్వాన్ అక్షర రెండవ స్థానాన్ని, జావలిన్ త్రో అండర్ 18 లో పోచంపల్లి కావ్య మొదటి స్థానం సాధించారు. రాణించిన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ అటుకుల స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

# సీనియర్ సిటిజెన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి

**-సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** పిల్లల నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్ల ప్రతినిధులకు జిల్లాలోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబెర్స్ గా నియమించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.



శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డే కేర్ సెంటర్ల ప్రారంభం సందర్భంగా మున్సిపల్ చట్టం మేరకు సీనియర్ సిటిజెన్స్ కు కో అప్షన్ మెంబెర్లుగా నియమిస్తా మన్నారని గుర్తు చేశారు. జిల్లాలోని జగిత్యాల,రాయికల్,మెట్ పల్లి, కోరుట్ల, ధర్మపురి మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపిక సందర్భంగా కో అప్షన్ మెంబర్లను నియమించాల్సిన దృష్ట్యా మా అసోసియేషన్ ప్రతినిధులకు ప్రాధాన్యతనివ్వాలని మంత్రిని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్‌ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి,బాలయ్య, గంగాధర్, కరుణ,విజయలక్ష్మి,జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌక్ వద్ద శనివారం గ్రామ ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు గంద్ర ప్రతాప్ రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు,యువత 2019లో పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన భారత జవాన్ల త్యాగాలను స్మరిస్తూ కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళు లర్పించారు.వారి ఆత్మశాంతికోసం మౌనం పాటించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన జవాన్ల త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. అమరులైన జవాన్ల ధైర్యసాహసాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాల నిపిలుపునిచ్చారు ,జోహార్,జోహార్, అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ,వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్, కస్తూరి సుమలత మల్లేష్, స్థానిక నాయకులు బందెల ఉదయ్, పెద్దూరి భరత్,వెలగందుల సంతోష్, గుమ్ముల




అజయ్, బొద్దు సంతోష్, గాలిపెల్లి మహేష్,నరేష్,బోడకుంటి తిరుపతి, రేగుంట నర్సయ్య,లకుమల్ల సాయి, మెరుగు ప్రవీణ్,గుమ్ముల తిరుమలేశ్, పల్లపు నవీన్, బోరే మహేష్, పందిరి వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు కోటిలింగాల సర్వం సిద్ధం

**-మండలంలో శివాలయాల ముస్తాబు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి, 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయం,గోదావరి పరిసరాలు శివరాత్రి ఉత్సవాల కు అన్ని ఏర్పాట్లతో సర్వం సిద్ధమైంది. మహాశివరాత్రిఆదివారం ఉదయత్ పూర్వం నుండే భక్తులు కోటిలింగాల గోదావరి స్నానాలు, శ్రీ కోటేశ్వర స్వామి దర్శనానికి పోటెత్తనుండడంతో ఆలయ కార్యనిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయానికి రంగులద్దడం తోపాటు విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్ళు ,వాహనాల పార్కింగ్,ఆలయంలో దర్శనం క్యూలైన్ల ఏర్పాటు,స్నాన





ఘట్టాల వద్ద గజఈతగాళ్లు,దుస్తుల మార్పిడి రూములు,మంచినీటి సౌకర్యం, పోలీస్ బందోబస్త్ లాంటి అన్ని చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ తెలిపారు.ఆలయంలో మహా శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు,లింగోద్భవ సమయంలో నిశిపూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. మండలంలోని ముత్తునూర్, వెంకటాపూర్,వెల్గటూర్,పైడిపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.వెల్గటూర్ నుండి కోటి లింగాలకు మూడు కిలోమీటర్ల దూరం ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యం లేక పోవడంతో ఇబ్బంది కలుగుతుంది. కనీసం శివరాత్రి పర్వదినం పురష్కరించుకొని జగిత్యాల,కరీంనగర్ నుండి కోటిలింగాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తే బాగుండేదని భక్తులు కోరుతున్నారు.





## విశ్రాంత లైన్ మేన్ కుటుంబానికి పవర్ ఉద్యోగుల చేయూత




**చురకలు విలేకరి,జగిత్యాల,ఫిబ్రవరి 14 :** జగిత్యాల పట్టణంలోని గంజ్ వీధిలో నివసిస్తున్న ఎండి.తహర్ అలీ ఎలక్ట్రిసిటీ విభాగంలో లైన్మన్గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేశారు.కొంతకాలంగా పేరాలసిస్ వ్యాధితో బాధపడుతూ అశక్త స్థితిలో ఉన్నారు.ఈ దుస్థితి సమాచారం అందగానే పవర్ ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ జగిత్యాల సభ్యులు స్పందించారు.బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో,నిత్యావసర సరుకులు,రూ.5వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వరుణ్ కుమార్, అశోక్ రెడ్డి, రమణ, రవిశంకర్ రావు,కుమార్,తిరుపతి,శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి,మల్లాపూర్,ఫిబ్రవరి 14 :** ఇటీవల మండలంలోని మోగిలిపేట గ్రామంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన మొగిలిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న రోడ్డ వైష్ణవి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు జడ్పీహెచ్ఎస్ మొగిలిపేట ఉపాధ్యాయ బృందం 13100 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోల్కొండ కళా,రమేష్,ఉపాధ్యాయులు లక్ష్మణ్,లింగన్న,రాధ,విజయ, ఇమ్రాన్, కన్నయ్య, జ్యోతి రాణి,సుమలత,సంతోష, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** విద్యార్థులకు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలని రాష్ట్రస్థాయి లీడ్ ఇండియా శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీచైతన్య, శ్రీనిధి విద్యాసంస్థల్లో విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయం పెట్టుకోవద్దని, పరీక్షలు దగ్గర పడుతున్న వేళ ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముసిపట్ల రాజేందర్, మోటివేషనల్ స్పీకర్స్ పి.శ్రీనివాస్, ఎం.చిరంజీవి, కళాశాల మల్లేశం,ప్రధానోపాధ్యాయులు మేఘమాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** మంత్రపురిగా, వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో ఎంతో విశిష్టత కలిగిన 5 శివాలయాలు ఉండడం విశేషం. గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వరాలయం,తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఓంకారేశ్వర,శ్రీ బిక్షేశ్వర ఆలయాలు,రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచాయి.ఈ ఆలయాల్లో ప్రతినిత్యం నిత్యాభిషేకాలు జరుగుతుంటాయి.ఆదివారం శివరాత్రి రోజున ఈ ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.భక్తులు అధికసంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని శివనామస్మరణ తో శివరాత్రి రోజున తన్మయులవుతారు. అలాగే శ్రీ సురాబాండేశ్వరాలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యత సంచరించుకు న్నాయి.అర్ధరాత్రి 12 గంటలకు ఈ ఆలయాల్లో శివలింగంపై "నిశీధళము" సమర్పించడానికి భక్తులు ఎంతో ఆరాటపడుతుంటారు.దక్షిణ భారతదేశంలో పశ్చిమ ముఖంగా స్వయంభుగా వెలసిన ఏకైక దేవాలయంగా శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. బోడగుడిగా పిలవబడే ఈ యొక్క ఆలయం యొక్క శిఖరాన్ని కీర్తిశేషులు మహావాది విస్సన్న కట్టించారు.అలాగే



శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయాన్ని లోకే పెద్ద రామన్న మనుమలులోకే మనోహర్, లోకే శరత్ వారి కుటుంబ సభ్యులు ఎంతో ముస్తాబు చేశారు.

**శివరాత్రి యొక్క విశిష్టత :**

శివరాత్రి పర్వదినం భక్తులకు ఎంతో ప్రాముఖ్యమైనది.మానవులకే కాకుండా దేవతల కూడా ఎంతో ప్రీతిపాత్రమైన పండుగ శివరాత్రి. ఎందువల్లనంటే అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మధనం చేస్తున్న సమయంలో అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది.హాలో హాలో అని అలాగే విడిచిపెడితే అది మురిలోకాలను దహించి వేసే ప్రమాదం ఉండడంతో దేవదానవులందరూ భయాందోళనకు గురవుతారు.హాలో హాలో నుండి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడుతారు.లోక కళ్యాణార్థం లోక రక్షణ



కోసం ఆ గరళాన్ని శివుడు తానే మింగి గొంతులో బంధించి హాలో హాలో నుండి ముల్లోకలను రక్షిస్తాడు.అందుకే ఆయన గరల కంఠుడయ్యాడు.అలాగే హాలాహల ప్రభావానికి శివుని కంఠం కామెడీ పోయి నీలముగా మారడంతో నీలకంఠుడయ్యాడు.హాలో హాలో అని గొంతులో బంధించడం మూలంగా శివునికి ఎంతో తాపం కలిగిస్తుంది.ఆ తాపాన్ని తగ్గించుకోవడం కోసం క్షీరసాగర మదనంలో పుట్టిన చంద్రుని తలపై ఉంచుకుంటాడు.అలాగే నిరంతరం తాపోపశమణం కోసం గంగను నెత్తిన పెట్టుకుంటాడు. అందుకొరకే శివునికి నిత్యాభిషేకం జరుగుతుంది.హాలో హాలో మింగిన శివుడు మూర్ఛిల్లుతాడు.ఆందోళన చెందిన దేవతలు శివునికి మెలుకువ వచ్చేంతవరకు తెల్లవారుఝ్ళ ఉపవాస దీక్ష చేపట్టి జాగరణం చేస్తారు. ఇదంతా కూడా బాగా బహుళ చతుర్వేసినాడు అంటే శివరాత్రి రోజు జరిగినది. అందుకే భక్తులందరూ శివరాత్రి రోజున ఉపవాసంతో పాటు జాగరణ చేస్తే శివుని కృపకు పాత్రులు అవుతారు.

**శివాలయంలో పాటించవలసిన నియమం:**

శివాలయములో ప్రవేశించిన తర్వాత నందికి ఏ ప్రక్కనుంచి లోపలకు వెళ్తారో ఆ ప్రక్కనుంచి మాత్రమే వెనక్కి రావాలి.శివలింగం,నందీశ్వరుల మధ్య నుంచి రాకూడదు.ఇలావచ్చినా పుణ్యం రాదు సరికదా పూర్వ జన్మలోని పుణ్యం కూడా పోతుంది.

**బిల్వ దళం ప్రాముఖ్యత:**

బిల్వం లేదా మారేడు దళం అంటే శివుడికి మహా ఇష్టం.బిల్వ దళం మూడు అకుల్ని కలిగి ఉంటుంది. ఇందులో కుడి ఎడమలు విష్ణు, బ్రహ్మలైతే మధ్యలో ఉండేది శివుడు. మారేడుకు "శివప్రియ"అని మరోపేరు ఉంది.బిల్వదళం పొరబాటున కాలికి తగిలితే ఆయుష్షు క్షీణిస్తుందంటారు. ఇది శివుడి అజ్ఞగా చెప్పబడింది. బిల్వం ఇంటి ఆవరణంలోని ఈశాన్యంలో ఉంటే ఐశ్వర్యం సిద్ధిస్తుంది.తూర్పున ఉంటే సౌఖ్యం కలుగుతుంది.పశ్చిమాన ఉంటే సంతానాభివృద్ధి.దక్షిణాన ఆపదల నివారణగా తెలుపబడింది.వసంతం, గ్రీష్మంలో బిల్వంతో శివున్ని పూజిస్తే అనంతకోటి గోదాన ఫలితం కలుగుతుంది.

## పుస్తెలమ్ముకొని పోటీ చేసిన సంజయ్‌కి..

# కార్పొరేటర్ అభ్యర్థులకు ఇచ్చిన లక్షలాది రూపాయలు ఎక్కడివి..?

**-ఎన్నికల ఫలితాలపై.. గెలుపు ఓటములపై విశ్లేషించుకుంటాం**

**-మరింత రెట్టింపుతో ప్రజా సమస్యలపై గొంతెత్తుతాం**

**-ఎంఐఎంకు ఓటేసి ఆదరించిన కరీంనగర్ ప్రజలకు కృతజ్ఞతలు**

**-ఘనంగా ఎంఐఎం పార్టీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**





**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై విశ్లేషించుకుని, ప్రజా సమస్యలపై రెట్టింపైన ఉత్సాహంతో గొంతెత్తుతామని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.శనివారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో పార్టీ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీని ఆదరించి ఓటేసిన కరీంనగర్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా తీర్పును శిరసావహిస్తామని, కొన్ని డివిజన్ల లో ఓటమిపై లోపాలను సరిదిద్దుకొని ప్రజా సమస్యలపై అలుపెరగకుండా పోరాడు తామని చెప్పారు.మున్సిపల్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి తమ పార్టీ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి నివేదికను అందజేసినట్లు పేర్కొన్నారు. హై కమాండ్ ఆదేశాల మేరకు త్వరలో కొన్ని డివిజన్లలో ప్రస్తుత కమిటీలను మార్చి,నూతన కమిటీలను నియామకం చేస్తామన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో పుస్తెలమ్ము కొని పోటీ చేశానని చెప్పుకున్న బండి సంజయ్‌కి, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థులకు తలా ఒక్కరికి లక్షలాది ఇచ్చి గెలవడానికి ఏవిధంగా సాయం చేశారని, దేశం కోసం, ధర్మం కోసమని నినదించే బండికి ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో కరీంనగర్ ప్రజలు గమనించాలన్నారు. దేశంలో కుల,మత,వర్గ,లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గుదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారీష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనన్నారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. నూతనంగా ఎన్నికైన ముగ్గురు కార్పొరేటర్లకు ఎంఐఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు హాఫీజ్ యూసుఫ్, ఆతిన, కార్పొరేటర్లు మొహసీన్ మొహియుద్దీన్, ఇబ్రహీం, నాయకులు అరిఫ్ అహ్మద్, బాబుజానీ, అజర్, సాజిద్, అంజద్ ఖాన్, అక్బర్, అన్వర్ ఖాన్, సురేశ్, గాలి రాజు, సుధాకర్, తాజుద్దీన్, షోయబ్ తహెవర్, అజీముల్లా ఖాన్, మజారోద్దీన్, వాజిద్ అలీఖాన్, షాకిర్ నహ్దా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీస్ రెండోవ వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 14 :** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీస్ జిల్లా అధ్యక్షులు అనుముల శ్రీకాంత్ మరియు చైర్మన్ మహమ్మద్ లాలా ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీలు పిట్ల ప్రభాకర్, ఆరెల్లి కాశీ విశ్వేశ్వర్, కో ఆప్షన్ సుదమల్ల శ్రీనివాస్, జిల్లా చైర్మన్ మహమ్మద్ లాలా మాట్లాడుతూ.. జిల్లాలో ఎలాంటి అన్యాయాలు, అక్రమాలు జరిగిన ప్రజలను ఇబ్బందికి గురిచేసిన వారి యొక్క సమస్యలు తీర్చడానికి లీగల్ సర్వీస్ ముందుంటుందని ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందాన్ని నింపడానికే లీగల్ సర్వీస్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# బొప్పాపూర్లోని శివపరాశక్తి పీఠంలో శివరాత్రి వేడుకలు

**-రుద్రాక్షలతో అభిషేకాలు, సప్త హారతులు,అఖండ భజనలతో పూజలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 14 :** శివరాత్రి పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ శివపరాశక్తి పీఠంలో పలు విధాల పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివ పరాశక్తి పీఠం పీఠాదిపతి మనోహర్ రాజు గురూజీ తెలిపారు.ఈ నెల15న శివరాత్రి పర్వదినం జరుపుకుంటున్నందున తమ పీఠంలో సాయంత్రం 4గంటల నుండి శివ అభిషేకాలు,భక్తులచే శివలింగానికి రుద్రాక్షలతో అభిషేకం, చేయించనున్నట్లు,అనంతరం భక్తులకు అల్పాహారం,పాలు,పండ్లు వితరణ చేయనున్నట్లు తెలిపారు.అనంతరం అఖండ భజన,సప్త హారతుల పూజలు, లింగోద్భవ అభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ పరాశక్తుల అనుగ్రహం పొందాలని పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ తెలిపారు.

# మహా శివునికి ప్రత్యేక పూజలు చేపట్టిన భక్తులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం గోదావరి నది ఒడ్డున వెలసినటువంటి శివునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పండితులు నరసింహ చారి అయ్యగారు మాట్లాడుతూ ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు గోదావరికి చేరుకొని గంగ స్నానాలు చేసి, మహాశివునికి పాలాభిషేకం,రుద్రాభిషేకం,మహాభిషేకం వంటి ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగానే మండలంలోని,చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల భక్తులు చేరుకొని దొంగ స్నానం చేసి శివుడికి ప్రత్యేక పూజలు చేయించుకోవడం జరిగిందని పండితులు నేరేడు కొమ్మ నరసింహ చారి అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అజ్ఞానపు చీకట్లను తొలగించేది విజ్ఞానం

**-మండల విద్యాధికారి కృష్ణహారి**
**-ఘనంగా విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం**
**-పూల్వామా ఘటనలో చనిపోయిన జవాన్‌లకు రెండు నిమిషాల పాటు మౌనం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 14 :** అజ్ఞానమనే చీకట్లను తొలగించేది విజ్ఞానమని అట్టి విజ్ఞానం విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియంలో అందుతుందని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం లో ప్రీ ప్రైమరీ,ప్రైమరీస్కూల్ 28వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.కార్యక్రమానికి ముందు పూల్వామా ఘటనలో చనిపోయిన జవాన్‌లకు రెండు నిమిషాల పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తల్లి దండ్రులు విద్యార్థులు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కృష్ణహారి హాజరై మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ,ప్రైమరీ స్థాయిలో విద్యార్థులు ఇంత చక్కని కళా ప్రదర్శన చేయడం హర్షించదగినదని అన్నారు.వేదిక మీద ఎలాంటి అణుకువ లేకుండా నృత్యాలు చేయడం చాలా అభినందనీయమన్నారు.చిన్నపిల్లలకు అన్నం తిన పెట్టే రాత్రి సమయంలో సెల్ ఫోన్లు ఇవ్వకూడదని వారికి అరుభయట పకృతి అందాలను సూర్య చంద్రులను నక్షంత్ర సముహాం గురించి తెలియజేయాలని అలా చేయడం వల్ల పిల్లలు ప్రకృతిని ఆస్వాదిస్తారన్నారు.చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల మేధస్సు తగ్గడంతో పాటు అనేక ఆనార్థాలకు గురి అవుతున్నారని ఆనారోగ్యం బారీనపడుతున్నారన్నారు అదేవిధంగా కుటుంబసభ్యులు పిల్లలతో కలిసి ప్రతి నిత్యం సామూహిక భోజనాలు చేయడంవల్ల కుటుంబ జీవన విధానం అలవడు తుందని కుటుంబ జీవనం మెరుగుపడుతుందన్నారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుబేరస్వామి మాట్లాడుతూ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కార్పోరేట్ స్కూల్స్‌కు దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నత విద్యను అందిస్తుందన్నారు.విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు ఉత్తమ విద్యార్థులుగా క్రీడాకారులుగా తీర్చిదిద్దుతుందని వారు కొనియాడారు.ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగ రంగాలలో స్థిరపడ్డారని వారు గుర్తు చేశారు, వార్షికోత్సవం సందర్భంగా ప్రీ ప్రైమరీ ప్రైమరీ తరగతులకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు వార్షికోత్సవ వేడుకలకు హాజరైన వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం లతీఫ్,నహీమ,పాఠశాల ప్రిన్సిపాల్ శరత్,సంతోష్,లీనాతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకే జై కొట్టిన మున్సిపాలిటీలు

**-తెలంగాణలో తిరుగులేని ప్రజా ప్రభుత్వం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :**

ప్రజా పాలనకే కాంగ్రెస్ ప్రభుత్వం జై కొట్టింది అని,తెలంగాణ లో తిరుగులేని కాంగ్రెస్ ప్రభుత్వం అని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మున్సిపల్ ఫలితాలే నిదర్శమాని,కాల్ బెల్ట్ వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ ,కార్పొరేషన్‌లలో కాంగ్రెస్ పార్టీ ను భారీ మెజారిటీ తో గెలిపించిన యావత్ సింగరేణి కార్మిక లోకానికి కృతజ్ఞతలు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్‌జి–3లోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో ఆర్ జి –3వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ,కోల్ బెల్ట్ పరిధిలోని10 మున్సిపాలిటీల లో 9 స్థానాలను మరియు అన్ని కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం సింగరేణి కార్మికుల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు.రాబోయే 16వ తేదీన జరగనున్న మేయర్ ఎన్నికల్లో కూడా అన్ని మేయర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని,ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయానికి జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు భట్టి విక్రమార్క,శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యేల సమన్వయ నాయకత్వమే కారణమని అన్నారు.2023 నుండి జరిగిన బైఎలక్షన్లు, లోక్‌సభ ఎన్నికలు,స్థానిక సంస్థల ఎన్నికలు సహా ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని,గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో 15శాతం ఓట్లు కూడా రాలేదని గుర్తు చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న BJP కొన్ని కార్పొరేషన్లలో కొంత మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ ఒక్క మున్సిపాలిటీ కూడా గెలవలేక పోయిందని,విమర్శించారు.ఐఎన్‌టియు సి జాతీయ అధ్యక్షులు డా.జి. సంజీవ రెడ్డి సూచనల మేరకు తెలంగాణలోని 60 లక్షల ఐఎన్‌టియుసి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించిందని,సింగరేణిని సర్వనాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు సింగరేణి కార్మికులకు తమ పాలనలో ఏమి చేసారో చర్చకు రావాలని,సవాల్ విసిరారు.అనంతరం జీఎం ఆఫీస్ లో ఆర్జి3 జీఎం మధుసూదన్ కలిసి స్థానిక సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, కోరారు.ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి,జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్,వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం,కొత్త సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకటస్వామి, సందెల కుమార్,జుబైర్,ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, సందీప్, మొగిలి, పందు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ బహుకరణ



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 14 :** వెల్గటూర్ మండలంలోని పాషిగామ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని రూ.14 వేల విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ ను శనివారం మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందయ్య, ప్రాథమిక పాటశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బరుపటి జనార్దన్, గోపతి నరేష్, కాంద్రపు మహేష్, ఉప సర్పంచ్ భూమయ్య, బి మహేష్, అజయ్, కంటెం సత్తయ్య, కె రాజు, కె మధు, కె రాజు కుమార్, కె అంజి, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడు మృతి



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 14 :** వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు గట్టు అయిలయ్య50..తాటి చెట్టు పైనుండి ప్రమాదవశత్తు జారీపడి మరణించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.పెద్ద కొడుకు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## శివపార్వతుల కల్యాణానికి సర్వం సిద్ధం



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 14 :** వీణవంక మండల కేంద్రంలో పురాతనమైన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ వేడుకకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ,చైర్మన్ రామిడి శ్రీనివాస్ (శ్రీధర్) ఆధ్వర్యంలో ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం,సోమవారం మహా అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించబడును తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందచేసిన సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 14 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామములో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ గ్రామానికి చెందిన గంగసరపు పెద్ద దేవయ్య కు 10000 చెక్ ఇవ్వడం జరిగనది వారితో పాటు గ్రామ ఉపసర్పంచ్ బొడ్డు రాజు మరియు పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ దయాకర్ రెడ్డి గంగసరపు రాము చంద్రయ్య ఆకారపు ఆంజయ్య చంద్రయ్య ఎస్కే డవల్ షకీర్ అబ్బు దత్తాద్రి కోయడ తిరుపతి గౌడ్ దేవరాజు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐకి సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 14 :** ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐగా శ్రీనివాస్ విధుల్లో చేరి రెండు సంవత్సరాలు శనివారంతో పూర్తి కావడంతో ఆయనను ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్, వార్డు సభ్యులు బాలకృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు గంట వెంకటేష్ గౌడ్ లు ఆయనను ఎక్సైజ్ సిఐ కార్యాలయంలో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎం కప్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్కు ఎంపికైన క్రీడాకారులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల వివరాలను అధికారులు వెల్లడిం చారు. జూనియర్, సబ్ జూని యర్ బాలబా లికలకు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గోన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అండర్ 15 బాలికల విభాగంలో కె ఆరాధ్య, ఎం లఖిల్, ఎన్ వనిత, వంశిక దేవద, వై సమన్విత ఉన్నారు. అండర్ 19 విభాగంలో ఎం పవిత్ర, ఎం మైథిలి, టి



జోషిక, టి సంజన, ఎన్ శృతిలు జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. బాలుర అండర్ 15 విభాగంలో వి గౌతమ్సాయి, ఎస్ జస్విత్, బి సాయిచరణ్, ఆర్ శ్రావణ్ కుమార్, టీ వరుణ్ సాయిలు జిల్లా జట్టుకు ఎంపికైనారు. అండర్ 19 బాలుర విభాగంలో కె నందన్, కె వరుణప్రసాద్, పి చిరంజీవచారి, పి భరత్ చంద్రలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గోనేందుకు అర్హత సాధించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఉదయ్కుమార్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లా ఖ్యాతిని రాష్ట్రానికి ఇనుమడింప చేయాలన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, ఎ విజయ్కుమార్, వల్లంభట్ల శ్రీనివాస్, సమ్మయ్య, పెటా అధ్యక్షులు వేల్పుల నురేందర్, తదితరులు పాల్గోన్నారు.

# కల్వచర్లలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## -నేడు స్వామి వారి కళ్యాణోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 14 :** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఆదివారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి జోడు సేవలు (ఎదురు కోళ్ళసేవ) అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని కల్వచర్ల గ్రామంలోని పురాతన ఆరు వందల నాటి శ్రీ ఊమామ హేశ్వర



స్వామి అలయంలో అదివారం ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా కళ్యాణం భక్తులు,ప్రజల విరాళాలతో నిర్వహించాం జరుగుతుందని,సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు. ఫిబ్రవరి 14 శనివారం స్వామి జోడు సేవలు ఎదురు కోళ్ళసేవ శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతుందని, 15 ఆదివారము శ్రీ ఊమామహేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించాం జరుగు తుందని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ 15 ఉదయం 4 గంటల నుండి 2 మధ్యాహ్నం వరకు స్వామి వారికి అభిషేకం. మధ్యాహ్నం 3-15 నుండి స్వామి వారి కళ్యాఘటం స్వస్తి పుణ్యావాచకం అంకురార్పణం, ధ్వజా రోహనం జరుపబడునాని, తెలిపారు. సా6-30నుండి రుద్రహవనము, హోమాము, ప్రసాద వితరణ జరుపబడునాని, రా 9-30 నిల నుండి మహరుద్రాభిషేకం రావ 12-01 నిలకు లింగోద్భవకాల యందు బిల్వార్చనము జరుపబడునాని, అనంతరం ఉదయం వరకు ప్రత్యేక కార్యక్రమాలు జాగరణం నిర్వహించాం జరుగుతుందని, . ఈ మహోత్సవానికి భక్త జనులందరు అధిక సంఖ్యలతో పాల్గోని 'శ్రీ ఉమామహేశ్వర స్వామి' వారికి కృపాకు పాత్రులు కాగలరని, సర్పంచ్ తెలిపారు.

# మెట్పల్లి మున్సిపాలిటీలో బీజేపీ మాస్టర్ ప్లాన్

## -మైనారిటీలకే వైస్ చైర్మన్ పదవి...?



**చురకలు విలేకరి,మెట్పల్లి, ఫిబ్రవరి 14 :** మెట్పల్లి మున్సిపాలిటీ లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే క్రమంలో బీజేపీ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తమకు సహకరించే మైనారిటీ అభ్యర్థికే వైస్ చైర్మన్ పదవిని కట్టబెడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు సంచలన ప్రకటన చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు,మైనారిటీ కౌన్సిలర్లకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే పలువురు స్వతంత్ర మైనారిటీ కౌన్సిలర్లు తమతో టచ్లో ఉన్నారని వెల్లడించారు.

**కమలం గూటికి మైనారిటీ కౌన్సిలర్లు....?**

**మెట్ పల్లి వైస్ చైర్మన్ పీఠంపై డాక్టర్ రఘు క్లారిటీ.!**

మెట్ పల్లి అభివృద్ధికి మైనారిటీల సహకారం అవసరం..అందుకే వైస్ చైర్మన్ పదవి వారికే ఇస్తున్నాం అని కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకులు డాక్టర్ రఘు ప్రకటించారు. గతంలో బీజేపీకి కంచుకోటగా ఉన్న మెట్పల్లికి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డుల్లో ఆశించిన స్థాయి 14సీట్లు రాకపోయినా,10 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా "కింగ్ మేకర్" పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా స్వతంత్రుల మద్దతు తో చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటా



మని, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో మెట్ పల్లి పట్టణాన్ని స్మార్ట్సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు యాదగిరి బాబు, అమ్దాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

# నేత్రదాత బాదం రవికిరణ్కు నివాళి

## -కుటుంబసభ్యుల నిర్ణయానికి ప్రశంసలు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి14 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్కు చెందిన బాదం లక్ష్మీ సత్యం కుమారుడు కీర్తిశేషులు బాదం రవికిరణ్ సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకుఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణరెడ్డి మాట్లాడుతూ దుఃఖ సమయం లో కూడా రవికిరణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం చాలా గొప్పదని అన్నారు. ఒక మనిషి ఈ లోకంలో లేకపోయినా, ఆయన కళ్ల ద్వారా మరో ఇద్దరు ఈ ప్రపంచాన్నిచూడగలగడంనిజంగా మహోన్నతమైన సేవ అని పేర్కొన్నారు. సమాజానికి ఇది ఆదర్శంగా నిలిచే నిర్ణయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి,నూక రమేష్,ఒర్రె సదయ్య,వార్డ్ సభ్యులు గోనె రాము,బనక అంజయ్య,సమ్మయ్య, బాలయ్య మోహన్ గారు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. రవికిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

# రక్తదానం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ ఫిబ్రవరి 14 :** గోదావరి ఖనికి చెందిన తుంగపిండి స్వప్న గోదా వరి ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు రక్తం అత్యవసరని వైద్యులు సూచించారు. ఈ మేరకు సదరు స్వప్న కుటుంబ సభ్యులు శివసేన సేవా సమితి అధ్యక్షులు గన్నెవరపు రవిని సంప్రదించారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ కు చెందిన తూండ్ల శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేశారు. ఈ సందర్బంగా రక్తదానం చేసిన శివసేన సేవా సమితి సభ్యుడు శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# నిరుపేద కుటుంబానికి సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఫిబ్రవరి 14 :** శ్వాసకోస ఇబ్బందితో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, ముంబై, స్థానిక బిస్తపల్లి గ్రామస్థులు కలిసి ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన బోరే చిన్న లింగయ్య కుటుంబాన్ని శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు పరామర్శించారు. అనంతరం లింగయ్య కుటుంబ సభ్యులకు కమిటీ సభ్యులు, బెస్తపల్లి గ్రామస్తులు కలిసి రూ. 12, 400, 25 కిలోల బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిస్తపల్లి గ్రామ మత్స్యకారులు, కుల పెద్దలు ధర్మాజీ నగేష్, గ్రామ సర్పంచ్ అరిపల్లి పెద్ద శ్రీనివాస్, కూనారపు వెంకటేశం, గుమ్ముల చిన్న రాజేశం, ధర్మాజీ ఓదేష్, మేడి వెంకటేష్, కట్టకాడి బోరె రాజేశం, తదితరులు పాల్గొని సహాయం అందించారు.

# హుజురాబాద్‌లో..మున్సిపల్ ఎన్నికలను రద్దు చేయాలి

**-చైర్మన్ ఎన్నికను నిలిపివేయాలి**
**-ఎన్నిక రద్దు పై హైకోర్టులో పిల్**
**-స్ట్రాంగ్ రూమ్ తాళం చెవి ఎక్కడ పోయింది?**
**-గడ్డపారతో స్ట్రాంగ్ రూమును ఎలా తెరిచారు?**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 14 :** హుజురాబాద్ మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ రిగ్గింగ్ కు పాల్పడిందని, ఎన్నికల పై ప్రజలకు ఎన్నో అనుమానాలు ఉన్నందున వెంటనే మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నిలిపి వేయాలని, ఎన్నికలు రద్దుచేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని, ఈ విషయమై హైకోర్టులో పిల్ వేస్తామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హుజురాబాద్ పట్టణంలో సుమారు 30 వేల మంది ఓటర్లు ఉన్నారని వారి ఓట్లకు విలువే లేదా? అని ఆయన ప్రశ్నించారు. పోలింగ్ జరిగిన తీరుపై అనేక అనుమానాలు ఉన్నాయని, బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన తర్వాత తాళం చెవి ఎక్కడ పోయిందని, ఎందుకు పోయిందని ఆయన ప్రశ్నించారు. అభ్యర్థులు అభ్యంతరాలు చెబుతున్నప్పటికీ పోలీసుల ఒత్తిడి మధ్య స్ట్రాంగ్ రూమును గడ్డపారతో ఎలా బద్దలు కొట్టి తెరిచారని ఆయన ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు ఈ అంశంపై విచారణ చేశారా? విచారణ చేస్తే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఒకే ఒక రోజులో పోలింగ్ కౌంటింగ్ మధ్య "కీ" ఎలా పోయిందని.. ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని, దీనిపై స్పష్టమైన సమాధానం ఎందుకు ఇప్పటివరకు ఇవ్వలేదని, ఆ సమయంలో కేబుల్ లను పీకి వేసి. సీసీటీవీ ఫుటేజీని ఎందుకు తొలగించారని ఆయన ప్రశ్నించారు. ఏడవ వార్డు కౌంటింగ్ టేబుల్ వద్దకు నాలుగవ వార్డు బాక్సులను తెచ్చారని, దీనిపై తమ పార్టీ అభ్యర్థి బండ నరేష్ అనుమానాలు, అభ్యంతరాలను అక్కడి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. కౌంటింగ్ వద్ద తమ పార్టీ ఏజెంట్లు అభ్యర్థులు అభ్యంతరాలు చెప్తే పోలీసులతో ఒత్తిడి చేయించారని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోను దొంగ ఓట్లతో గెలిచే ప్రయత్నం చేసిందని ఆయన దుయ్యబట్టారు. హుజురాబాద్ మునిసిపల్ ఎన్నిక వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అధికార యంత్రాంగంతో మ్యాచ్ ఫిక్సింగ్ అయినట్లుగా తెలుస్తోందని ఆయన ఆరోపించారు. నేను చేసిన ఆరోపణ తప్పైతే ముక్కు భూమికి రాసి క్షమాపణ చెప్తానని ఆయన అన్నారు. తమ అనుమానాలపై తమ పార్టీ అభ్యర్థులు రిటర్నింగ్ అధికారికి పిటిషన్ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే సమయంలో మూడు గంటల పాటు కరెంటు ఎందుకు పోయిందని ఆయన ప్రశ్నించారు. మొదటి వార్డులో 827 ఓట్లు పోలైనట్లుగా ఏజెంట్లకు స్లిప్ ఇచ్చారని, కానీ 850 ఓట్లు పోలైనట్లుగా కౌంటింగ్ లో వచ్చిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓట్లు గుద్దుకున్నట్టుగా స్పష్టంగా తెలుస్తోందని అందుకే అలాంటి తీర్పు వచ్చిందని ఆయన అన్నారు. 16వ తేదీన జరిగే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో తాము జెండా ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**
**-శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు**
**-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**







చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు,వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.దుబ్బ రాజన్న ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కల్యాణవేదిక పై శివపార్వతుల కళ్యాణ మహోత్స వాన్ని జిల్లా కలెక్టర్ దంపతులు మరియు విశేషంగా హాజరైన భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మరియు శివపార్వతుల దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు.జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్,పారిశుధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని,భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందరు అధికారులు సమన్వయంతో పని చేస్తూ భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో అనూష ,ఎమ్మార్వో వహీద్, ఎంపీడీవో సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కులు



తూర్పాటి లక్ష్మీదుర్గ రాజు పంజాల మనోజ్ మంచికట్ల ప్రశాంతి మురళి

**-నాడు ఓటమి చెందారు.. నేడు గెలుపొందారు**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మున్సిపాలిటీలో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన నలుగురు అభ్యర్థులు,వారి కుటుంబ సభ్యులు ఈ ఎన్నికల్లో గెలుపొందారు. ఇందులో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందగా ఈ ఎన్నికల్లో తన భార్య లక్ష్మీదుర్గను బరిలో నిలిపి 23 వ వార్డులో విజయం సాధించారు. 21 వ వార్డులో బీజేపీ అభ్యర్థి పంజాల మనోజ్ తల్లి జ్యోతి (పంజాల కళాధర్ సతీమణి) గత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందగా ఈ ఎన్నికల్లో వారి కుమారుడు మనోజ్ విజయం సాధించారు. 26 వ వార్డులో మంచికట్ల మురళి గతంలో పోటీ చేసి ఓటమి చెందారు. ఐతే ఈసారి ఎన్నికల్లో అతని భార్య కొండ ప్రశాంతి బీజేపీ అభ్యర్థిగా గెలుపొందారు. 27 వ వార్డులో కోయల్కార్ బాలాజీ గతంలో ఓటమి చెందారు. ఈ ఎన్నికల్లో అతని భార్య భారతి గెలుపొందారు. గత ఓటమితో నిరాశ చెందకుండా వీరంతా మళ్ళీ పోటీ చేసి గెలవడం గమనార్హం.

**ఆ వార్డుల్లో ప్రధాన పార్టీలు మూడో స్థానంలోకి..**

హుజురాబాద్ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ 5,13,14,21,28 వార్డుల్లో మూడో స్థానానికి పడిపోగా, అధికార కాంగ్రెస్ పార్టీ 7,25 వార్డుల్లో మూడో స్థానానికి పడిపోయింది.

**పార్టీల వారిగా ఓట్ల శాతాలు ఇవే..**

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 24104 మంది ఓటర్లు ఓటు వేశారు. ఇందులో కాంగ్రెస్ పార్టీకి 40 సుమారు శాతం, బి ఆర్ ఎస్ కు 30 శాతం, బి జె పి కి 20 శాతం ఓట్లు లభించాయి. ఇందులో 30 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 9542 ఓట్లు, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ అభ్యర్థులకు 7254 ఓట్లు, బీజేపీ అభ్యర్థులకు 4657 ఓట్లు, బి ఎస్ పి ఇద్దరు అభ్యర్థులకు 7 ఓట్లు, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఏడుగురు అభ్యర్థులకు 357 ఓట్లు, ఇతర చిన్న 5 పార్టీల అభ్యర్థులకు 106 ఓట్లు, 39 మంది ఇండిపెండెంట్లకు మొత్తం కలిపి 2181 ఓట్లు లభించాయి. అధికార పక్షంలో ఉన్న కాంగ్రెస్ మొదటి స్థానంలో, బి ఆర్ ఎస్ రెండోస్థానంలో, బీజేపీ మూడో స్థానంలో నిలిచాయి.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్‌కు

# బ్రాహ్మణపల్లి విద్యార్థులు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు పెద్దపల్లి జిల్లా మండలం బ్రాహ్మణపల్లి శ్రీఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన సిఎం కప్‌లో కిక్ బాక్సింగ్ పోటీలో మండలంలోని బ్రాహ్మనపల్లి శ్రీఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. పో టీల్లో అద్భుత ప్రదర్శనతో గెలుపొందిన విద్యార్థులు స్టేట్ లెవెల్‌కు ఎంపికై తమ పాఠశాలకే కాకుండా ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని కరస్పాండెంట్ చిప్ప భాస్కర్ అభినందించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపాల్ చిప్ప సుజాత మార్గనిర్దేశం, కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ కఠిన శిక్షణ ముఖ్య కారణమ ని తెలిపారు. విద్యా ర్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ పేర్కొన్నారు. స్టేట్ లెవెల్ పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులకు పాఠశాల శుభాకాంక్షలు తెలిపి మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.గెలుపు పయనంలో అడుగు లు వేస్తున్న యువ క్రీడాకారు లకు ప్రాంత ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.